# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | మంగళవారం, జనవరి 13, 2026 | సంపుటి:11 | సంచిక : 263 | పేజీలు: 8 | వెల : రూ.5




## ట్రాఫిక్ నియంత్రణ కొరకు కఠిన చర్యలు

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్

# 8 కోట్లు ఇవ్వకుంటే చంపిపారేస్తాం

**హైవే పనుల్లో కమిషన్ కోసం రేవంత్ సన్నిహితుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ బరితెగింపు**

**మారణాయుధాలతో బెదిరించి నేషనల్ హైవే 44 కాంట్రాక్టు పనులు ఆపించిన సంపత్**

**కొండా సురేఖ ఓఎస్డీ డెక్కన్ సిమెంట్పై తుపాకీ బెదిరింపులు మరువకముందే మరో ఘటన**

**బీచుపల్లి అలంపూర్ నేషనల్ హైవే 44 రోడ్డు కాంట్రాక్ట్ దక్కించుకున్న భ్రమర ఇన్ఫ్రా పనులు జరగాలంటే రూ.8 కోట్లు ఇవ్వాలని సంపత్ అనుచరుడు పీటర్సన్ బెదిరింపులు**

**సైటికి కారులో వచ్చి.. సంవతన్నకి పైసలిస్తావా.. చస్తావా అని మారణాయుధాలతో ధమ్కీ**

**పనులు ఆపేసి బెదిరింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన భ్రమర ఓనర్ జగదీష్ ప్రసాద్**

**రేవంత్ సన్నిహితుడు అని ఎఫ్ఐఆర్ రాయకుండా ఫిర్యాదు కాపీని దాస్తున్న పోలీసులు**

**ఇప్పటికే, తుంగభద్ర నుండి భారీ ఎత్తున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సంపత్**



SREE BHRAMARA INFRASTRUCTURES PRIVATE LIMITED

Ltr. No: SBIPL/NH-44/AE-MBNR/2025-26/168 Date: 09.01.2026

To
The Station House Officer,
Kodandapuram P.S
Itikyala Mandal,
Jogulamba Gadwal District,
Telangana State.

Subject: Construction of 6-Lane Underpasses (3 No's) and allied works on Existing 4 Lane Hyderabad to Bangalore Section of NH-44 from Km 162+915 to Km 188+540 in the State of Telangana on EPC Mode, as part of Long-term Rectification of MoRTH Identified Black Spots (TG-03-66, TG-03-67, TG-03-71 & TG-03-75) – Forceable Stoppage of Site Activities and execution of work – in view of threats and Manhandling of site staff by the said to be the henchmen of Mr. Sampath Kumar, Ex- MLA, Alampur Constituency – Request to take action against the offenders-Requested reg.

Ref: 1. NHAI Contract Agreement; Dated:24.01.2025

Respected Sir,

With reference to the subject and reference cited, we wish to bring to your kind notice that on 06 January 2026, some people said to be the henchmen of Mr. S.A. Sampath Kumar, Ex-MLA, Alampur constituency under the leadership of one Mr. Yellanagari Jaipal Reddy, S/o Y. Venkatarami Reddy, R/o H. No 1-98, Nakkalapally, Itikyal Madal, Contact No : 9490502959 and Mr. Akepogu Peterson Alias Peter Itikyala , contact no 9676200040 and another 4 people in a car bearing no TS 33 E 6768 which is said to be owned by Mr. Jaipal Reddy of Jinkalpally Village came to the spot where the subject work was being executed by the company in NH -44 it starts from Srinagar to Kanya Kumari highway at latitude 15.983271 and longitude 77.976280 at about 11.58 AM near Vemula Village, forcibly stopped the work by threatening the staff and labour working in this part and also bet them with dangerous weapons, which caused hurt and grievous hurt. They have also threatened the staff that if they continue the work, till they permit them to do the operations. They have also stated that if any complaint is given against them, they will again come and beat.

They have also stated that they are sent by Mr. S.A. Sampath Kumar, Ex- MLA, Alampur constituency to stop the work till further information is sent to the company to continue the

- 1 -

8-3-833/104, Opposite Tanvir Hospital, Main Road, Kamalapuri Colony, Hyderabad-500073, Telangana

work. They have also advised the staff to inform the company management to settle the issue by paying the ransom amount as demanded at an early date for peaceful execution of the work.

Subsequently, in the evening at about 5PM, where excavation activities for RE wall portion was in progress by the other site staff where they were not aware of the incidents occurred in the morning, the same persons again went to these spots namely Bonavalli and RTA Check-post in the same vehicle bearing no TS 33 E 6768 and threatened the Site Engineers and bet the excavator operator.( Photographs of Car and the photo of the person who bet our staff are herewith enclosed as an evidence.)

In view of the above incidents, the Site Engineers and other staff were subjected to serious mental agony, safety threats which resulted in stoppage of work. The following are the details of the manpower available at the site who were doing the execution of works is as follows

- Site Engineering Staff & Supervisors: 17 Nos
- Drain Labourers: 13 Nos
- Boundary Wall Labourers: 10 Nos
- New Jersey Crash Barrier Casting Labourers: 6 Nos
- RE Panel Casting Labourers: 12 Nos
- NMR Labourers: 14 Nos
- Machinery Operators: 32 Nos
- Machinery Helpers: 15 Nos

None of the above personnels are willing to continue the work due to fear of life-threatening situations and safety, and all machinery operators have also expressed their inability to work under such dangerous conditions.

The machinery deployed at site and currently lying idle includes:

- Motor Graders: 2 Nos
- Soil Compactors: 2 Nos
- Tractor Trolley: 1 No
- Hydra Crane: 1 No
- Excavators: 4 Nos
- Dumpers: 15 Nos
- JCBs: 2 Nos
- Water Tankers (12 KL capacity): 2 Nos






జోగులాంబ గద్వాల జిల్లా / స్పెషల్ కరెస్పాండెంట్, నవతరం: కొండా సురేఖ ఓఎస్టీ డెక్కన్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులను గన్ పెట్టి బెదిరించిన వ్యవహారం మరిచిపోకముందే, మరో కాంగ్రెస్ నాయకుడి అరాచకం వెలుగులోకి వచ్చింది. గద్వాల జిల్లా బీచుపల్లి, అలంపూర్ మధ్య కేంద్ర నిధులతో చేపట్టిన నేషనల్ హైవే 44 ఆరు లేన్ల విస్తరణ పనులు దక్కించుకున్న భ్రమర ఇన్ఫ్రా సంస్థను లక్ష్యంగా చేసుకుని రూ.8 కోట్ల కమిషన్ ఇవ్వాలని బెదిరించారనే వార్త కలకలం రేపుతోంది కమిషన్ ఇవ్వకపోతే చంపి పారేస్తామంటూ మారణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేశారని సంస్థ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 6న రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతానికి టీఎస్33ఈ6768 నంబరు గల కారులో వచ్చిన ఆకేపోగు పీటర్సన్తో పాటు మరికొందరు అనుచరులు పనులను అడ్డుకుని, మారణాయుధాలు చూపిస్తూ బెదిరించారని భ్రమర ఇన్ఫ్రా సంస్థ అధిపతి జగదీష్ ప్రసాద్ తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినప్పటికీ, రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే సంపత్ పేరు రావడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఫిర్యాదు పత్రాలను దాచిపెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నేతల నుంచి ఆదేశాలు వచ్చాయన్న కారణంతోనే కేసు నమోదు కాలేదని బాధితులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలోని తుంగభద్ర నది నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్, అక్రమంగా భారీ ఎత్తున ఇసుక రవాణా చేస్తున్నాడనే ఆరోపణలు కూడా తీవ్రంగా ఉన్నాయి. ఒక్కో టిప్పర్ నుంచి నెలకు రూ.10 లక్షల వరకు వసూలు చేస్తున్నారని, ఈ అక్రమ రవాణాకు పోలీసులు దగ్గరగా ఉండి సహకరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# పర్యావరణానికి హాని కలిగించుకూడదు

లక్నో, నవతరం: రాష్ట్రంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చే చేపట్టబడుతున్న వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మౌలిక సదుపాయాల అభివృద్ధి రాష్ట్రానికి అవసరమని, కానీ అది పర్యావరణానికి హాని కలిగించకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి, పర్యావరణాన్ని సమతుల్యం చేయడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత. ఏదైనా ప్రాజెక్టు కోసం చెట్ల నరికివేత అనివార్య పరిస్థితులలో మాత్రమే జరగాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. నరికివేత చెట్ల సంఖ్య కంటే ఎక్కువ చెట్లను నాటాలని నిర్ధారించాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం 35 కోట్ల చెట్లను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి బాధ్యతను నిర్వచిస్తూ... జిల్లా మేజిస్ట్రేట్ వారానికొకసారి, ప్రధాన కార్యదర్శి పక్షం రోజులకు ఒకసారి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏ స్థాయిలోనైనా పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్డు ప్రాజెక్టులు ఆలస్యం లేకుండా పూర్తయ్యేలా ఎన్.హెచ్.ఏ.ఐ., జిల్లా పరిపాలన మధ్య మెరుగైన సమన్వయాన్ని ఏర్పరచాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టులు ఉత్తరప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి మరియు పారిశ్రామిక విస్తరణకు పునాది. ఈ ప్రజా సంక్షేమ ప్రాజెక్టులలో పారదర్శకతను నిర్ధారించడానికి, భూసేకరణకు సంబంధించి రైతులతో ప్రత్యక్ష సంభాషణ నిర్వహించాలని యూపీ ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తుల జోక్యాన్ని సహించము. ప్రాజెక్టుల నాణ్యత మరియు సకాలంలో పూర్తి చేయడంలో ఎటువంటి రాజీ పడకూడదన్నారు.



## అప్పుడెట్లుండే.. ఇప్పుడెట్లున్నది?

సర్పంచ్లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# మరిన్ని ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

**సురభి కళామందిర్లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో సత్యశ్రీనాథ్ మ్యూజికల్ జర్నీ**

**ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్**





హైదరాబాద్, నవతరం: శేరిలింగంపల్లి నియోజకవర్గం, సురభి కాలనీ శ్రీ అవేటి మనోహర్ సురభి కళామందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో... నంది అవార్డు గ్రహీత వి. సత్యశ్రీనాథ్ తన 15 ఏళ్ల కళా సేవా ప్రయాణంలో సాధించిన విశేష విజయాలను, తాను రచించిన పాటలను ప్రజలతో పంచుకున్నారు. నాటక రంగం, సంగీత రంగాల్లో తను సాధించిన రచించిన దర్శకత్వం వహించిన నాటక రంగంలో తన ప్రయాణాన్ని కాలనీ వాసులకు వివరించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా సత్యశ్రీనాథ్ నిరంతరంగా అద్భుతమైన గీతాలు రచిస్తూ కళారంగానికి విశేష సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల ప్రశంసలు పొందుతూ ముందుకు సాగుతున్న సత్యశ్రీనాథ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వెంకట్ రెడ్డి, ఎస్ఏ జయకృష్ణ ఎస్ ఏ. శేఖర్ ఆర్ కోదండరావ్ సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలమ్ యాదవ్, తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశేషంగా తోడ్పాటు అందించారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహుళార్థసాధక మందిరాలు ప్రారంభించిన బుల్డోజర్‌బాబా





లక్నో, నవతరం:ప్రపంచ వేదికపై భారతదేశానికి, భారతీయతకు కొత్త గుర్తింపును ఇచ్చిన యువ సాధువు స్వామి వివేకానంద జయంతి అయిన 'జాతీయ యువజన దినోత్సవం' సందర్భంగా లక్నోలోని ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజన గౌరవం, యువ సాధికారత కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రతిభకు కొత్త ఊపునిచ్చే లక్ష్యంతో, ఖేలో ఇండియా పథకం కింద 5 బహుళార్థసాధక మందిరాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు అనంతరం మూడు గ్రామీణ స్టేడియంలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ జిల్లాల యువత ఏర్పాటు చేసిన స్టార్టప్‌లు, ఆవిష్కరణలు మరియు స్వదేశీ ఉత్పత్తుల స్టాల్‌లను ముఖ్యమంత్రి సందర్శించారు మరియు రాష్ట్ర స్థాయి వివేకానంద యువజన అవార్డును ప్రదానం చేయడం ద్వారా ప్రతిభావంతులైన యువతను సత్కరించారు.

# ప్రజా సంక్షేమమే అత్యంత ప్రాధాన్యత





ఉత్తర్ ప్రదేశ్, నవతరం: లక్నోలోని తన అధికారిక నివాసంలో జరిగిన 'జనతా దర్శనం' సందర్భంగా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివిధ జిల్లాల ప్రజల సమస్యలను విన్నారు. అనంతరం, వాటి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీ సంత్ వామన్‌భావు మహారాజ్‌కు కోట్లాది నివాళులు

ముంబై, నవతరం: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో, 'శ్రీ సంత్ వామన్‌భావు మహారాజ్ 50వ వర్ధంతి కార్యక్రమం' బీడ్‌లోని శ్రీ క్షేత్ర గహినినాథ్ గడ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫడ్నవీస్ శ్రీ క్షేత్ర గహినినాథ్ గడ్ భక్తులతో సంభాషించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మాట్లాడుతూ... నేను దేవునిలో భాగమైన శ్రీ సంత్ వామన్‌భావు మహారాజ్ భక్తుడిగా ఇక్కడికి వచ్చానని అన్నారు. శ్రీ సంత్ వామన్‌భావు మహారాజ్ లోయలగుండా ప్రయాణించి భగవత్ ధర్మాన్ని ప్రబోధించారు. సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించి సమాజంలో సామరస్యాన్ని తీసుకువచ్చారు. శ్రీ క్షేత్ర గహినినాథ్ గడ్, కీర్తన ద్వారా మనస్సు స్వచ్ఛంగా ఉంటే, ప్రవర్తన స్వచ్ఛంగా ఉంటుందని సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ఆయన సందేశం ఇచ్చారు. శ్రీ క్షేత్ర గహినినాథ్ గడ్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం ఒక పథకం ప్రారంభించబడింది, దాని కింద, కోటను అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడి నుండి శ్రీ క్షేత్ర పంఢర్‌పూర్ వరకు పల్లకీ మార్గం త్వరలో పూర్తవుతుందని, ఈ కోట పనులన్నీ చేపడతామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అన్నారు. మంత్రి పంకజ ముండే, ఎమ్మెల్యే సురేష్ ధాస్, ఎమ్మెల్యే మోనికా రాజలే, శ్రీ క్షేత్ర గహినినాథ్‌గడ్‌కు చెందిన మహంత్ హెచ్‌బిపి విఠల్ మహారాజ్, ఇతర ప్రముఖులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.







# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**:: కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలో పాత గాజులరామారం డివిజన్ లోని కైసర్ నగర్ కు ఆనుకుని ఉన్న ఎలిప్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని పోలీస్ వారు మూసివేయడంతో దానిని పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉందని ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి అనేకమంది సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని, కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని ఇందులో ఎలిప్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారి లో గతంలో ఒక కిడ్నాప్ జరిగిందని అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేయడం జరిగిందని ఈ మార్గం ద్వార డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అందుచేత ఈ రహదారిని పరిశీలించడానికి రావడం జరిగిందని తెలియజేశారు. వెంటనే పోలీసు అధికారులతో కూడా మాట్లాడటం జరిగింది. ఈ విషయాన్ని ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, సిపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బస్తి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడలేదని మరోసారి స్పష్టం అయింది. నీటి పంపకాల విషయంలో పొరుగు రాష్ట్రాలతో పేచీలు పెట్టుకోవడం ఇష్టం లేదన్న ఈ ముఖ్యమంత్రి చేతగాని మాటలు న్యాయ పోరాటంలోనూ ప్రతిఫలించడం తెలంగాణ రాష్ట్రం చేసుకున్న దురదృష్టం. ఏపీ ప్రభుత్వం కేంద్ర సర్కారు అండతో అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై విచారణ అర్హత లేని పిటిషన్ వేసి రాష్ట్రం హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాసింది. నీటి సోయి లేని ముఖ్యమంత్రి, ప్రభుత్వంలోని ఇతర ముఖ్యుల వల్ల తెలంగాణ నీటి హక్కులను పెను నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఏపీ ప్రభుత్వ అక్రమ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుంది.. తెలంగాణ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ఉద్యమిస్తుంది.**

**- తెలంగాణ జాగృతి, ఆన్లైన్**






## ఏఐ సమ్మిట్‌ను సందర్శించిన యోగి ఆదిత్యనాథ్

లక్నో, నవతరం: దేశంలో తొలిసారిగా జరుగుతున్న గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో భాగమైన "ఉత్తరప్రదేశ్ ఏఐ, హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిటు సోమవారం నాడు లక్నోలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ సమక్షంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సాంకేతికత సున్నితత్వంతో అనుసంధానించబడినప్పుడు మాత్రమే, విధానం ఆవిష్కరణ ద్వారా నడపబడుతుంది, పాలన నమ్మకంపై ఆధారపడి ఉంటుంది, అభివృద్ధి అందరినీ కలుపుకుంటుంది, భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందన్నారు. ఆచరణాత్మక పరిష్కారాలు, ప్రభావవంతమైన పైలట్ ప్రాజెక్టులు, స్పష్టమైన కాలపరిమితి గల కార్యాచరణ ప్రణాళికకు మార్గం సుగమం చేయడంలో ఈ సమావేశం విజయవంతమవుతుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విశ్వాసం వ్యక్తం చేశారు.





**ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మద్దతు ఇచ్చే స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఢిల్లీ ప్రభుత్వ ఈ చొరవ ద్వారా, అర్హులైన విద్యార్థులు తమ విద్యను నమ్మకంగా కొనసాగించడానికి, స్వావలంబన భవిష్యత్తును రూపొందించుకోవడానికి వీలు కల్పిస్తున్నారు.** - నవతరం, న్యూ ఢిల్లీ



**మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం నాడు ముంబైలో రాజమాత జిజావు మాసాహెబ్, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు నివాళులర్పించారు.**

-నవతరం, నవీ ముంబై

# ట్రోనో సిద్ధాంతమన్న ట్రంప్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామ్రాజ్య వాద విషపు చూపు వెనుజులా నుంచి డెన్మార్క్ పాక్షిక ఏలుబడిలో ఉన్న గ్రీన్ లాండ్ పై పడింది. అమెరికా మన్రో సిద్దాంతం ప్రాతిపదికన రెండు అమెరికా ఖండాల పై ఏ ఐరోపా దేశం కూడా తమ వలసలను విస్తరించడానికి వీలులేదు.అక్కడ ఏ సాయుధ బలగాలు ఉపయోగించడానికి అమెరికా అనుమతించదని అప్పటి అమెరికా అధ్యక్షుడు మన్రో 1823లో కాంగ్రెస్ లో ప్రకటించాడు. ఆ సిద్ధాంతాన్ని ఆసరాగా తాను గ్రీన్ ల్యాండ్ ను ఆక్రమించి రష్యా, ఇతర దేశాలు జోక్యం చేసుకునే అవకాశం లేకుండా చేస్తాననని,ఇకపై ఈ సిద్ధాంతం ట్రోనో సిద్ధాంతం అని ట్రంప్ ప్రకటించడం విశేషం.ఏట్టి పరిస్థితుల్లోనూ గ్రీన్ ల్యాండ్ ను స్వాధీనం చేసుకుంటామని నిస్సిగ్గుగా ప్రకటించారు.దాంతో డెన్మార్క్,గ్రీన్ ల్యాండ్ రగిలిపోతున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతానికి,ఉత్తర అమెరికా మధ్యలో గ్రీన్ లాండ్ ఉంది.అక్కడ అమెరికా సైనిక స్థావరం ఉంది.గ్రీన్ ల్యాండ్ ఆర్కిటిక్ మంచుతో అధిక ప్రాంతం కప్పబడి ఉంటుంది.కేవలం 57 వేల మంది జనాభాఉన్న గ్రీన్ లాండ్ తాము అమెరికా తాటాకు చప్పుళ్లకు బెదరమని,అవసరమైతే పోరాడతామని తేల్చిచెప్పారు.తాముగ్రీన్ లాండర్లు..డానిష్ పౌరులుగా నే కొనసాగుతాయన్నారు.ఇదేవిషయం ఇప్పటికే డెన్మార్క్ అమెరికాను హెచ్చరించింది. నాటోకూటమి లో భాగమైన డెన్మార్క్ అమెరికాదాడిచేస్తే నాటో నాశనం ఖాయమని తేల్చిచెప్పింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన రక్షణ కూటమి విచ్చిన్నమవడం ఖాయమంది. డెన్మార్క్ వారు 500 ఏళ్ల క్రితం గ్రీన్ ల్యాండ్ లోఅడుగుపెట్టినంత మాత్రాన ఆ భూభాగం వారిది కాదని ట్రంప్ బోకరింపులు చేస్తుండడం గమనార్హం.2019లో ఆయన మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు గ్రీన్ ల్యాండ్ కొంటానని ఆఫర్ ఇచ్చారు. ఆ తరువాత వెనక్కి తగ్గారు.అమెరికారక్షణ కోసంతమకు గ్రీన్ ల్యాండ్ అవసరమని ట్రంప్ నమ్ముతున్నారు. కేవలం ట్రంప్ రష్యా,చైనా బూచీలు చూపి గ్రీన్ ల్యాండ్ వారిని అడుగు పెట్టనివ్వనని ప్రకటిస్తున్నారు.అది కేవలం అక్కడ ఉన్న ప్రకృతి వనరులపై ఆయన కన్ను మాత్రమేనని అందరికీ తెలిసిన విషయం.

బ్రిటీష్ సామ్రాజ్య వాదం స్థానే అమెరికా మన్రో కొత్త పేరుతో తన సామ్రాజ్య వాదాన్ని అమలు చేస్తున్నది.ఇరాక్,వెనుజులా అందుకు తాజా తార్కాణం.అలాగే ఇరాన్ పై కూడా ఆంక్షలు వేస్తున్నది. గతంలో క్యూబాలో కమ్యూనిస్టు ఉద్యమం పెరగకుండా తీవ్రయత్నాలు చేసింది.అమెరికాలో పార్టీలు,మనుషులు మారినా వారి సామ్రాజ్య వాద వైఖరి మాత్రం మారడం లేదు.ప్రచ్ఛన్న యుద్ధం తరువాత సోవియట్ పతనంతో అమెరికా ఏకైక అగ్రరాజ్యం గా ఆవిర్భవించింది.రష్యాకూడా అణ్వస్త్ర దేశం కావడం,పుతిన్ ఏలుబడిలో గత 20 ఏళ్లుగా వ్యూహాత్మకంగా శక్తివంతమైన దేశంగా రూపుదిద్దుకుంది.దాంతో చైనా కలిస్తే మరింత శక్తివంతం అవుతుందని అమెరికా భయపడుతున్నది.అందులో భాగంగా వాటిని విడగొట్టాలని విశ్వప్రయత్నం చేస్తున్నది.అలాగే ప్రపంచంలో తనకు తిరుగు లేదని,తనమాటే అందరూ వినాలనే పెద్దన్న పెత్తనం చేస్తోంది.అలాగే ప్రపంచంలో అత్యధిక వనరులున్న ప్రాంతాలను తన సైనిక బలంతో ఎలాగైనా కైవసం చేసుకోవాలోనని చూస్తుంది. అదే కొత్త సామ్రాజ్య వాద మన్రో పెత్తనం గా భావించాలి.దాన్ని తిప్పి కొట్టడానికి ప్రపంచ దేశాలు సిద్ధంగా ఉండాలి.

**- యం.వి.రామారావు**





**'డమ్ డమ్ డమరు'... అత్యంత భక్తిపూర్వక క్షణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పవిత్ర సోమ నాథ ఆలయంలో ప్రార్థనలు చేసి, ఆశీస్సులు పొందారు. ఆ ఆలయం ప్రతిబింబించే శాశ్వతమైన భక్తి మరియు సహన స్ఫూర్తికి ఆయన నివాళులర్పించారు.- నవతరం, బ్యూరో రిపోర్ట్**

## మాది మనసున్న ప్రభుత్వం!

**::: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, జనవరి 12,నవతరం: దివ్యాంగుల కోసం నిర్వహించిన సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. మాది మనసున్న ప్రభుత్వం, అందుకే సమాజంలోని ప్రతి వర్గం సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ పరిష్కార మార్గాలు చూపుతూ ముందుకు సాగుతోంది అని స్పష్టం చేశారు. గతంలో సంక్షేమం అంటే కొన్ని శాఖలకే పరిమితమయ్యేదని, కానీ తమ ప్రభుత్వం దివ్యాంగుల తో సహా అన్ని వర్గాల సంక్షేమానికి సమగ్రంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు, దివ్యాంగుల జంట వివాహ ప్రోత్సాహాన్ని రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచుతూ విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో దివ్యాంగుల సంక్షేమానికి రూ.60 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే రూ.100 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఖరీదైన రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు, బ్యాటరీ వీల్‌చైర్లు వంటి ఆధునిక సహాయక పరికరాలను ప్రభుత్వ ఖర్చుతోనే దివ్యాంగులకు అందిస్తున్నామని చెప్పారు. ఈ పరికరాలను సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు జీవితంలో మరింత ముందుకు సాగాలని సూచించారు. అలాగే దివ్యాంగులు పదోన్నతి పొందినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతంలోనే పోస్టింగ్ ఇవ్వాలనే ఉద్దేశంతో జీఓ నెం.34ను తమ ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారి సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం ముందుకు సాగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.

# హైడ్రా ప్రజావాణికి 76 ఫిర్యాదులు

**చెరువులను పునరుద్ధరించాలంటూ వినతులు**



హైదరాబాద్, నవతరం: నగరంలో అభివృద్ధి చెందిన చెరువులను చూసి.. తమ ప్రాంతాల్లో ఉన్న వాటిని కూడా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. చెరువులు కబ్జా అవ్వకుండా కాపాడాలంటున్నారు. చెరువులను అనుసంధానం చేసిన వరద కాలువలను పునరుద్ధరించమని అడుగుతున్నారు. ఒకప్పటి చెరువుల వైభవాన్ని చెబుతూ.. మంచనీటి సరస్సులగా మార్చమని కోరుతున్నారు. జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్, ప్రగతినగర్ చెరువు, కాటేదాన్‌లోని నూరమహ్మద్‌కుంట, ఫిల్మ్‌నగర్ చెరువు ఇలా నగరం నలుమూలల నుంచి చెరువులను అభివృద్ధి చేయాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, పాతబస్తీలోని బమ్-రుక్న్ - ఉద్ - దౌలా చెరువు పర్యాటక ప్రాంతాలుగా మారాయని.. తమ ప్రాంతంలో ఉన్న చెరువుల దుర్గంధాన్ని వదిలించాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. అలాగే రహదారులు, పార్కుల ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులూ అందాయి. లే ఔట్‌లోని రహదారులను, పార్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 76 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు దారల ముందే పరిష్కార బాధ్యతలను అప్పగించారు. కొన్ని ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి వస్తామని హైడ్రా కమిషనర్ వారికి చెప్పారు.

**ఫిర్యాదులు ఇలా..**

జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఆనుకుని ఉన్న ఫాక్స్ సాగర్ కబ్జాలను తొలగించి.. మరో ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో కోరారు. వెయ్యికి పైగా ఆక్రమణలున్నాయని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఫాక్స్ సాగర్ నుంచి నేరుగా హుస్సేన్ సాగర్‌కు ఉండే వరద కాలువ కూడా పలుచోట్ల కబ్జాలకు గురైందని.. పునరుద్ధరించాలని కోరారు. తాగునీటితో పాటు.. సాగునీటిని అందించిన ఈ చెరువును పునరుద్ధరిస్తే అనేక మత్స్యకార కుంటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని.. ఇక్కడి నివాసిత ప్రాంతాలకు ఆహ్లాదకరంగా మారుతుందన్నారు. మరో పర్యాటక ప్రాంతంగా దీనిని అభివృద్ధి చేయవచ్చునని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గ్రామంలో సర్వే నెం. 223లో ఉన్న మాలకుంట చెరువును హైడ్రా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరారు. చెరువు కట్టను ధ్వంసం చేసి నీటిని బయటకు వదిలేసి ఆక్రమణలకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చెరువులో చేపలను పెంచుకుంటూ జీవనోపాది పొందేవాళ్లమని.. ఇప్పుడు తమ బతుకుదెరువు కూడా కోల్పోయామని వాపోయారు. మాలకుంట చెరువు కట్టను వెంటనే పునర్నిర్మించి, చెరువులో వేసిన సిమెంట్ పైపులను తొలగించాలని కోరారు. వెంటనే ఎఫ్టిఎల్ హద్దు రాళ్లు వేసి చెరువు ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక మత్స్య పారిశ్రమిక సంఘం సభ్యులు ప్రజావాణిలో కోరారు.

కొండాపూర్ సీఎంసీ లేఔట్‌లోని రహదారి ఆక్రమణకు గురౌతోందని నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గతంలో ఫిర్యాదు చేయగా.. జిహెచ్‌ఎంసి ద్వారా సీసీ రోడ్డు వేయించడంలో హైడ్రా చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే అదే రోడ్డులో గ్రావెల్ పోసి రాకపోకలను పూర్తిగా అడ్డుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధాన రహదారికి అనుసంధాన మార్గంగా ఉండటం వల్ల వెంటనే ఆ రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. సీసీ రోడ్డుపై మట్టి పోసి రాకపోకలకు ఆటంకం కలిగించిన ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దంబర్‌పేట విలేజ్‌లోని బాలాజీ లే ఔట్‌ను ఆనుకుని ఉన్న ఓఆర్ ఆర్ సర్వీసు రోడ్డును కలుపుతూ 40 ఫీట్ల రహదారిని ఆక్రమించి.. ఏకంగా నిర్మాణాలు చేపట్టారని.. దీంతో ఆ లే ఔట్లోని ఇతర ప్లాట్లకు దారి లేకుండా పోయిందని బాలాజీ లేఔట్ ప్లాట్ యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రహదారి స్పష్టంగా ఉన్నా ఒకవైపు ఉన్న ప్లాట్లు కొన్న వ్యక్తి ఏకంగా రహదారిని ఆక్రమించి కళాశాల మైదానంగా వాడుకుంటున్నారని.. వెంటనే రోడ్డును పునరుద్ధరించాలని కోరారు.



## కీర్తిశేషులు గౌరీ శంకర్‌గౌడ్ సేవలు చిరస్మరణీయం

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు సాధనలో గౌరీ శంకర్ గౌడ్ పాత్ర చిరస్మరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కీర్తిశేషులు గౌరీ శంకర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని.. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటితరం రాజకీయాలలో సౌమ్యుడిగా, అజాత శత్రువుగా నిలవడం గౌరీ శంకర్ గౌడ్ కి దక్కిందన్నారు. జిన్నారం, గుమ్మడిదల రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రవీణ విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఈ.రోజు సాయంత్రం 4:00 గంటలకు గుమ్మడిదలలో మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ పోటీలు ముగింపు కారణంగా ముఖ్య అతిథులుగా పటాన్చెరు బి. ఆర్. ఎస్. ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు రానున్నారు కావున మన పార్టీ ముఖ్యులు మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పిటిసిలు కార్యకర్తలు మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు అందరూ రావాలని కోరుతున్నాం**

**- బి.ఆర్.ఎస్. పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి**



## సమస్యలకు పరిష్కారం చూపండి

**::: ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు**

హైదరాబాద్, నవతరం: కుత్బుల్లాపూర్ మొట్టమొదటి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు లెనిన్ నగర్, మగ్దూమ్ నగర్, శ్రీనివాస్ నగర్ లో సీసీ రోడ్స్, వివిధ సమస్య లపై అలాగే... శ్రీరామ్ నగర్ (బి) లో నెలకొన్న వివిధ సమస్య లపై, ప్రధానంగా సాయిబాబా టెంపుల్, దర్గా దగ్గర చెత్త వెయడం ద్వారా భక్తులుకు, రాకపోకలు సాగిస్తున్న ప్రజలుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని, బస్తిల్లో పాడైన బోర్లను బాగు చేయంచి ప్రజా అవసరం, గుడి, దర్గా లకు దర్శనం కొరుకు వచ్చే భక్తులకు ఉపయోగపడేలా బోర్లు రిపేర్ చేయంచాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో చింతల్ సర్సిల్ డీసీ లావణ్య ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. వెంటనే డీసీ స్పందించి సంబంధిత అధికారులకు మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 279 రోడమేస్త్రి నగర్ కాంగ్రెస్ యువజన నాయకులు గుమస్తా మధుసూదన్, రాజిరెడ్డి, రామకృష్ణ మహాదేవపురం సీనియర్ నాయకులు ప్రసాద్ థౌసిఫ్, జబ్బార్, యువ నాయకులు సాయి, తదితరులు పాల్గొన్నారు.



## సన్మానం తీరు మారింది

**రహదారిని సాధించిన వారిని అభినందించిన హైడ్రా కమిషనర్**

దుండిగల్, నవతరం: ప్రజల విజ్ఞప్తుల మేరకు పనులు చేసి పెట్టిన వారిని సన్మానించుకోవడం పరిపాటి. అధికారులను కలిసి కృతజ్ఞతగా మిఠాయి తినిపించి సాలువతో సన్మానిస్తారు. అదే ఉద్దేశంతో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ సర్కిల్ లోని డాలర్ మెడోస్ కాలనీ ప్రతినిధులు సోమవారం నాడు హైడ్రా కార్యాలయానికి వచ్చారు. కాని సీన్ రివర్స్ అయ్యింది. లే ఔట్ ప్రకారం ఉండాల్సిన రహదారి కోసం పోరాడి.. సాధించుకున్న మిమ్ములనే సన్మానించాలని చెబుతూ.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారిని శాలువాలతో సత్కరించారు. మీ లాంటి వాళ్లు మరెంతోమందికి స్ఫూర్తి అంటూ అభినందించారు. 20 ఎకరాలలో మొత్తం లే ఔట్ వేయగా 250 కుంటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. ఇక్కడ 5 ఎకరాల వరకూ డెవలప్‌మెంట్ కు తీసుకున్న వ్యక్తి చుట్టూ ప్రహరీ నిర్మించి రహదారిని మూసేయడంతో అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారిపై ఉన్న ఆటంకాలను తొలగించింది. దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు సిమెంట్ రోడ్డు కూడా వేశారు. ఇందుకు కృతజ్ఞతగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను సన్మానించాలని డాలర్ మెడోస్ నివాసితులు భావించారు. ఇలా వచ్చిన వారినే సన్మానించి.. అక్కడ సమస్యను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించిన హైడ్రా ఇన్‌స్పెక్టర్ నరేష్‌ను కూడా అభినందించారు. డాలర్ మెడోస్ కాలనీ నివాసితులు మరికొంతమందికి ఆదర్శం కావాలని హైడ్రా కమిషనర్ కోరారు.




## సంక్రాంతి లక్ష్మీకి స్వాగతం

అదిగో అదిగో
ఆకాశపు అంచుల నుంచి
భూమి ఒడిలోకి దిగివస్తోంది
శుభాలనొసగే సంక్రాంతి లక్ష్మీ

సుఖసంతోషాల పల్లకీలో
ఊరేగుతూ ఇంటింటా చిరునవ్వుల
సంబరాల్ని వెన్నెలవెలుగుల్ని పంచే
సౌభాగ్య లక్ష్మి ఈ సంక్రాంతి లక్ష్మి...

మెండుగా ఎద నిండగా
అన్నపూర్ణ ఆశీస్సుల వర్షంతో
పచ్చని పంట పొలాలు ఆలపించే
కృతజ్ఞతా గీతం ఈ సంక్రాంతి పర్వదినం...

ఇది గంగిరెద్దుల గర్వపు నడకొ
ఇది పతంగుల స్వేచ్ఛా విహారం...
ఇది హరిదాసుల హరినామ స్మరణ...
ఇది పిండివంటల తిండి పండుగ...
ఇది ఆడపడుచుల ఆశల పండుగొ

ఇది భోగి మంటల వెలుతురు గీతం
ఇది ముత్యాల ముగ్గుల మౌనకావ్యరొ
ఇదొ దూరమైన బంధువుల ఆత్మీయ
ఆలింగనాల అనుబంధాల పండుగ...

ఇది ఆశబోతు అల్లుళ్లకు అతిథి
సత్కారాలు చేసే ఆత్మీయుల పండుగ...

సకల భోగాలను సుఖశాంతుల వరాలనిచ్చే
ఆదిత్యునికి భక్తితో చేసే
ఆరాధనే ఈ సంక్రాంతి పండుగ...

పితృదేవతలకు స్మరణగా
కృతజ్ఞతగా సంతర్పణ చేసే
పెద్దల పండుగే ఈ సంక్రాంతి పండుగ...

అదిగో అదిగో వస్తోంది
సంతోషాల సంక్రాంతి లక్ష్మి
పలుకుదాం స్వాగతం సుస్వాగతం...

**రచన:**
**కవిరత్న, సాహిత్య ధీర**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక సంస్కరణలు

### తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

కూకట్పల్లి, నవతరం: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖను పారదర్శకంగా, అవినీతి రహితంగా, ప్రజల కేంద్రంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక సంస్కరణలను అమలు చేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి (మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా)లో సమీకృత సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక, కార్పొరేట్ ప్రమాణాలతో కూడిన సమీకృత కార్యాలయాలను దశలవారీగా నిర్మిస్తామని మొదట ఓఆర్ఆర్ పరిధిలో, ఆ తర్వాత జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలలో నిర్మిస్తామని తెలిపారు. మొదటి దశలో, ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మరియు సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 39 సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్‌లుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బిల్డర్లు ఈ భవనాలను నిర్మించి, ఐదేళ్ల పాటు వాటిని నిర్వహిస్తారని తెలిపారు. ఈ శాఖను కేవలం ఆదాయ కేంద్రీకృత నమూనా నుండి



ప్రజా సేవా కేంద్రంగా మారుస్తున్నామని, పేదల భూములు, ప్రభుత్వ భూములను పరిరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని, కేటాయించిన భూములను ఎప్పుడైనా సేకరించాల్సి వస్తే సరైన పరిహారం అందేలా చూస్తామని మంత్రి ఉద్ఘాటించారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానం

### భవిష్యత్ దిశఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా 'సమగ్ర నివేదిక రూపకల్పన'






హైదరాబాద్, నవతరం: ?తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టింది. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు, బండారు శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్ కమిటి సభ్యులు విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు. సోమవారం తెలంగాణ వివిధ ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో, ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతులపై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్ల ను రూపొందించడం జరుగుతుందని తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు, సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రధాన లక్ష్యమని, త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవిత ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## రూ. 95 కోట్ల పనులకు శ్రీకారం

**::: చేవెళ్లకు ఆరోగ్య సంరక్షణలో ఆధునీకరణ**

హైదరాబాద్, నవతరం: రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లలో రూ. 17.50 కోట్ల వ్యయంతో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా ఉన్నతీకరించే పనులకు మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వారు రూ. 95 కోట్ల విలువైన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు. రోగులతో మాట్లాడారు, ఆసుపత్రి సేవలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసులో నిందితుడుగా అల్ ఫలా వర్సిటీ చైర్మన్ జావెద్

**అక్రమ మార్గాల్లో వచ్చిన నిధులతోనే వర్సిటీ భవనాలు నిర్మించారని భావిస్తున్న ఈడీ**

**పీఎంఎల్ఏ కింద చర్యలకు సిద్ధమవుతున్న ఈడీ**




న్యూ ఢిల్లీ, నవతరం: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన ఆస్తులను జప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమైంది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసుతో సంబంధం ఉన్న వ్యవహారంలో అల్ ఫలా విద్యా సంస్థల ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని గత నవంబరులో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న ఈ యూనివర్సిటీ భవనాలు అక్రమ మార్గాల్లో వచ్చిన నిధులతోనే నిర్మించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద చర్యలు తీసుకునేందుకు ఈడీ రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే అల్ ఫలా ట్రస్టు చెందిన స్థిర, చరాస్తుల విలువలను అంచనా వేసే ప్రక్రియ చేపట్టినట్లు సమాచారం. ఈ మదింపు పూర్తయిన వెంటనే యూనివర్సిటీ ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.



## సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తీ లో సోమవారం నాడు సీ.సీ. రోడ్లు యూజీడీ సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్, సునీల్ రెడ్డి, విగ్నేష్, కార్తీక్, ప్రకాష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఎఫ్ఏ రాజు, బస్తీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, నవతరం: నియోజకవర్గ పరిధి తారనగర్ శ్రీ తుల్జా భవాని ఆలయంలో నూతనంగా నియమితులైన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొని నూతన ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా బీకేవీ రాజశేఖర్ రెడ్డి ప్రమాణం చేయగా, ట్రస్ట్ సభ్యులుగా వి. పవన్ కుమార్, ఎం. సత్యనారాయణ, ఎం. శిరీష, బి. శ్రీనాథ్, ఎం. రేణుక గౌడ్, జి. రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఆలయ అర్చకులు ఎం. ప్రణీత్ కుమార్ సమక్షంలో ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..."శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులతో నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు అంకితభావంతో పనిచేయాలని" ఆకాంక్షించారు. ఆలయ పరిపాలన మరింత బలోపేతం కావాలని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. డాక్టర్ రవి కుమార్, ప్రకాష్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, గోపి యాదవ్, బాలరాజ్ యాదవ్, ప్రసాద్, మరియు ఆలయ భక్తులు పాల్గొన్నారు.



## సాయినాథుని సన్నిధిలో మంత్రి నారా లోకేశ్ దంపతులు

ఆంధ్రప్రదేశ్, నవతరం: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా సోమవారం ఉదయం మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం షిరిడీని సందర్శించారు. ఈ ఉదయం సూర్యోదయానికి ముందు సాయిబాబా సన్నిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే అత్యంత విశిష్టమైన 'కాకడ హారతి' కార్యక్రమంలో లోకేశ్, బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ సభ్యులు, ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికి, బాబా వారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. దర్శనం అనంతరం లోకేశ్ దంపతులు ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా క్రతువు ముగిసిన తర్వాత అర్చకులు వారికి బాబా వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఏపీలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలని కోరుకుంటూ మంత్రి ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. లోకేశ్ వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కూడా ఉన్నారు.

## పతంగులు ఎగురవేసే వేళ జరభద్రం

**గాలిపటాలతో జాగ్రత్తలు**

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



వైరా, జనవరి 12,నవతరం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకులు విద్యార్థులు చిన్నారులు గాలిపటాలను ఎగర వేస్తున్న క్రమంలో జాగ్రత్తలు పాటించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులు, విద్యార్థులు చిన్నారులు గాలిపటాలను భవనాలపై విద్యుత్ వైర్ల క్రింద గాలిపటాలు ఎగర వెయ్యకూడదని అలాగే పరిగెత్తుతూ గాలిపటాలను తీయడానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో గాలిపటాలను ఎగరవేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. అంతేగాక చిన్నారులు ఎగరవేసి తెగిపోయిన గాలిపటాల వెనకాల పరిగెత్తకూడదని ఆయన గ్రామస్తులకు చిన్నారులకు విజ్ఞప్తి చేశారు గాలిపటాలను ఎగరవేసే క్రమంలో తల్లిదండ్రులు సైతం పర్యవేక్షణ చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సూచించారు.




## బాలలను బడులకు పంపేలా ప్రోత్సహించాలి

మెదక్, నవతరం: బాల్యం కార్మికంగా మారకూడదని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పిలుపునిచ్చారు. "ఆపరేషన్ స్మైలులో భాగంగా జిల్లావ్యాప్తంగా 28 కేసులు నమోదు చేసి, 26 మంది బాలలను రక్షించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని తెలిపారు.

## ప్రత్యేకంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి

**::: బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ**



కూకట్పల్లి, నవతరం: ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న 2026--27 కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలు సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న ఓబీసీల అభివృద్ధికి ఇది అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.



## ఎండీఆర్ ఫౌండేషన్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

పటాన్చెరు, నవతరం: స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో, సమాజ సేవలో నిరంతర కృషికి గుర్తింపుగా ఎండీఆర్ ఫౌండేషన్ కు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ఈ అవార్డును తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అధ్యక్షుడు జయరాం కోమటి ఎండీఆర్ ఫౌండేషన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సంఘ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఎండీఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. విద్య, పేదలకు సహాయం, సామాజిక సేవ, అనాథ శవాలకు అంత్యక్రియలు, యువత ప్రోత్సాహం, వంటి రంగాల్లో ఎండీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.



## బల్దియా నేడు, రేపు మెగా ఈ వ్యర్థాల సేకరణ

హైదరాబాద్, నవతరం: జీహెచ్ఎంసీ నేడు మరియు రేపు దాని పరిమితుల్లో మెగా ఈ – వ్యర్థాల పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. పౌరుల నుండి నేరుగా ఈ – వ్యర్థాలను సేకరించడానికి ప్రత్యేక వాహనాలు, నియమించబడిన కౌంటర్లను నియమించారు. ఇది సురక్షితమైన పారవేయడం, పరిశుభ్రమైన నగరాన్ని నిర్ధారిస్తుంది.





# సంక్రాంతి రంగోలిలో జనగాం కలెక్టరేట్





హైదరాబాద్, నవతరం: జనగాం ప్రారంభంలోనే సంక్రాంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. కలెక్టరేట్‌ను ఎచీ+ూలు నిర్వహించిన ఉత్సాహభరితమైన రంగోలిలతో అలంకరించారు. వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది రూపొందించిన ఈ రంగోలిలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇతివృత్తాలను హైలైట్ చేశాయి. ఇవి ఐక్యత, ప్రజా సేవను ప్రతిబింబిస్తాయి. జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, వారి జీవిత భాగస్వాములతో కలిసి, ప్రతి రంగోలిని వ్యక్తిగతంగా వీక్షించారు, సృజనాత్మకతను అభినందించారు. అంతర్ విభాగాల జట్టుకృషిని ప్రశంసించారు. గ్రామం, మండల, జిల్లా స్థాయిలో సమన్వయ స్ఫూర్తికి కలెక్టర్ పిలుపునిచ్చారు. రంగోలి పోటీ విజేతలను సత్కరించారు, పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక అవార్డులు లభించాయి, టీఎన్జీవో డైరీని ఆవిష్కరించారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ముగించారు.

# అభివద్ధిపై అసూయతోనే జగన్ దుష్ప్రచారం

**ప్రజల ఆస్తుల్ని కబళించే ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసింది.**

**పట్టాదారు పాసు పుస్తకాల తప్పుల్ని రెవెన్యూ యంత్రాంగం త్వరగానే సరిచేస్తుంది.**

**యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.**

**బొడ్డురాయి వార్షికోత్సవంలో పాల్గొని ప్రజలకు అన్నవితరణ చేసిన మాజీమంత్రి, ఎంపీ.**



ఆంధ్రప్రదేశ్, నవతరం: ప్రభుత్వ సొమ్ముతో పాటు.. తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్నఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయంతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజుముద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. తర్వాత గ్రామంలోని బొడ్డురాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నవితరణ చేశారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు.

**ప్రజల ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్ ను 11 కు పడేసింది**

ప్రజల భూములు, ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసిందని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే. కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని రూ.25 లక్షలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధికోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు. నారా - నందమూరి కుటుంబాలకు తిమ్మాపురం గ్రామం అత్యంత ప్రీతిపాత్రమైనదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనల ప్రారంభోత్సవానికి మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణిని ఆహ్వానించనున్నట్టు ఆయన తెలిపారు.

**ఐక్యతే అభివృద్ధి పథన నిలిపింది : ఎంపీ లావు**

తిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథన నిలిపిందని ఎంపీ లావు శ్రీ కష్ణ దేవరాయలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన చెప్పారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజవకర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మద్దిరాల మ్యాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, తేళ్ల సుబ్బారావు, పోపూరి వెంకయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలినేని శేఖర్, ఎంపీటీసీ రాజేష్, రాజేశ్వరి, సర్పంచి ప్రభావతి, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా?

**ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ను నిలదీసిన మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్.**






కుషాయిగూడ, నవతరం: కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలో కుషాయిగూడ డివిజన్ సాయి కృష్ణ నగర్ కాలనీ దొంగ డాక్యుమెంట్లు సృష్టించి బై నెంబర్లతో రాత్రికి రాత్రే సర్వే నెంబర్ 174, 175, 176 లలో అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ శ్రీహరిని ప్రజావాణిలో కుషాయిగూడ కు చెందిన మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్ నిలదీశారు. సోమవారం ప్రజావాణిలో కుషాయిగూడ డివిజన్ కు చెందిన కాసుల రవీందర్ గౌడ్ ప్రజావాణిలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంపై నిప్పులు చెరిగారు. పీకలదాకా అవినీతిలో కూరుకుపోయారని, అక్రమ అక్రమ నిర్మాణదారులకు వంద పాడుతున్నారని లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలో నాగార్జున నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 3 లో 5 అంతస్తుల భవనం కడితే రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం జరిపిన మున్సిపల్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫిర్యాదు చేసిన పిటిషన్ కాపీని అక్రమ నిర్మాణదారులకు చేరవేస్తున్నారని విమర్శించారు. కాసుల రవీందర్ గౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతోనే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఆగమేఘాలపై వెళ్లి కుషాయిగూడ డివిజన్లో సాయి కృష్ణ నగర్ కాలనీలో సాయి కృష్ణ నగర్ కాలనీ లో షాపింగ్ కాంప్లెక్స్ కు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. అట్టి స్థలము 420 చదరపు గజాల స్థలం ప్రజా అవసరాల కోసం షాపింగ్ కాంప్లెక్స్ కు ఉంటదని మున్సిపల్ అధికారులు తెలిపారు అక్రమ నిర్మాణం కాకుండా అట్టి స్థలంలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రజా అవసరాల రీత్యా ప్రజలకే ఉంటుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మీడియాకు వెల్లడించారు. అక్రమ నిర్మాణదారులపై ప్రజా అవసరాల రీత్యా ఎవరైనా ప్రజా ఆస్తులను కబ్జా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి హెచ్చరించారు. సాయి కృష్ణ నగర్ కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు.



## క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**జాతీయ స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తెలంగాణ జట్టు**

పటాన్ చెరువు నియోజకవర్గ నవతారం:- జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 కబడ్డీ జూనియర్స్ పోటీలలో నాలుగో స్థానం సాధించిన తెలంగాణ జట్టుకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలలో పాల్గొన్న జట్టు సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జట్టు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జట్టు మేనేజర్ గోపాల్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ భూమిని కాపాడండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించిన పాటి గ్రామస్తులు**

పటాన్ చెరువునియోజకవర్గ నవతరం :- ముత్తంగి డివిజన్ పాటి గ్రామ పరిధిలో గల హనుమాన్ దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూమి కబ్జాకు గురవుతుందని.. కబ్జాకోరుల నుండి భూమిని కాపాడాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 197 లో ఒక ఎకరా 33 గుంటలు హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని.. ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వా రికార్డులోనూ హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి భూమి రక్షణకు పాటుపడాలని వారు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వ, దేవాదాయ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.. అతి త్వరలో పూర్తి సర్వే నిర్వహించి.. భూమి రక్షణకు సొంత నిధులతో ఫెన్సింగ్ సైతం వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.



**స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు మరియు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

**- నవతరం, కూకట్పల్లి**



## ఘనంగా కిషన్‌రావు జన్మదిన వేడుకలు

**కిషన్ రావు సంపూర్ణ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలను ఆకాంక్షించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు కిషన్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో కిషన్ రావు ను సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కిషన్ రావు కేక్ కట్ చేయగా ఎమ్మెల్యే వారికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో ఎంతో అనుభవం కలిగిన నాయకులు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో మరింత కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల్లోనే కూటమి ప్రభుత్వం దూకుడు!

## జాబ్ క్యాలెండర్ హామీ ఏమైంది?

## సూపర్ సిక్స్ హామీలకు పాతర

## పలాస ఎమ్మెల్యే నోట అభివృద్ధి మంత్రం

## టిడిపి పలాస పట్టణ నేతలు మాత్రం భూకబ్జాలు, చెరువుల ఆక్రమణలు, మద్యం అధిక ధరలతో బిజీ బిజీ!

## జగనన్న చేపట్టనున్న మరో ప్రజా సంకల్ప యాత్రకు ఎదురుచూస్తున్న ప్రజానీకం

## వైఎస్ఆర్సిపిఅధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు



నవతరం: పలాస: అప్పులు చేయకుండా సంపద సృష్టించి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ సారధి చంద్రబాబు సొంత ప్రయోజనాల కోసం ఇష్టానుసారం అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పులు కూపంగా మార్చేసారని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. సోమవారం ఆయన పలాసలోమీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో ఇంతవరకు సుమారు రూ. 3 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. కేవలం 18 నెలల్లో రూ.2.66 లక్షల కోట్లు అప్పుచేసి సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్ గా మార్చేసారనిబమ్మిడి దుర్యోధనరావుఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పు లో 80 శాతం అని,సంపద సృష్టి అంటే ఇదేనా? అని నిలదీశారు. నాడు వైఎస్ జగన్ పాలనలో అప్పులపై అడ్డగోలు ఆరోపణలు చేస్తూ..రాష్ట్రం శ్రీలంక అవుతుందంటూ గోబెల్స్ ప్రచారం చేశారని, ఇప్పుడు చంద్రబాబు పాలనలో సగటున రోజుకు రూ.500 కోట్లు అప్పు చేస్తుంటే.. రాష్ట్రం దివాలా తీస్తున్న విషయం కూటమి ప్రభుత్వ పాలకులకు తెలియదా ? అంటూ ఆయన ప్రశ్నించారు. ఎక్సైజ్ బాండ్లతో బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ ద్వారా రూ.5, 490 కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం.. భవిష్యత్తు ఎక్సైజ్ ఆదాయాన్ని తాకట్టు పెట్టడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. నాడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఏపీబీ సీ ఎల్ ద్వారా అప్పు చేస్తే.. గగ్గోలు పెట్టిన టిడిపి నేతలు , కోర్టులో కేసులు వేశారని, కేంద్రానికి ఫిర్యాదులు చేశారని, నాడు తప్పు అయితే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఒప్పు అయ్యిందా అని ఆయన ప్రశ్నించారు. నాడు అప్పులు చేసి అందుకు అనుగుణంగా నేరుగా ప్రజలకు సంక్షేమాన్ని ఇచ్చిన హామీ మేరకు అర్హత ప్రామాణికముగా ఇవ్వడం జరిగిందని అదేవిధంగా నాడు నాడు నేడు ద్వారా వేలాది పాఠశాలలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందని నాలుగు పోర్టులు , పది జెట్టీలు తదితర మరియు వేలాదిదాచవాలయ భవనాలు ఆరోగ్య కేంద్రాలు పశు వైద్య కేంద్రాలు ఎన్నెన్నో మరెన్నో మెడికల్ కాలేజీలు తదితర అభివృద్ధి కార్యక్రమాలలో కొన్నింటిలో దక్షిణ భారతదేశంలోనే మొదటి స్థానంలోనూ భారతదేశంలోని ఐదవ స్థానంలోనూ కఠినమైన కరోనా కాటు వేసిన సందర్భంలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆదుకున్న నాటి ప్రభుత్వమని ఆ అభివృద్ధిని నేడు పేర్లు మార్చి ఓపెనింగ్ చేస్తూ గ్లోబల్ ప్రచారాన్ని చేసుకుంటున్న కూటమి సర్కారు తీరు ఆస్యాస్పదమనిఆయన దుయ్య బెట్టారు.నేడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తి శాతం న్యాయంగా ఇవ్వటం లేదని, నేటి ప్రభుత్వం సంక్షేమ పెన్షన్ వేయి రూపాయలు పెంచి లక్షలాదిమందిపెన్షనర్లకు తొలగించి మొండి చేయి చూపుతూ కుంటి సాకులనుచెప్పడం శోషనీయంఅని వాపోయారు. చంద్రబాబు సృష్టిస్తానన్న సంపద మాటేమో గానీ రుణ సృష్టికర్త కర్తగా నిలుస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేకాట, మట్టి, కంకర, ఇసుక, మద్యం మాఫియాలే కొనసాగుతున్నా యని బహుశా సంపద సృష్టి అంటే నాయకులకు ఆర్థిక తోడ్పాటును వనరులు ద్వారాద దోచుకో వడమేమో అని ఆయనఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, అప్పులు అక్రమాలు, దౌర్జన్యాలతోరెడ్ బుక్ రాజ్యాంగ పాలనలి సాగుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఎవరిని అడిగినా తాము మోసపోయామని బాధపడుతున్నారని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలను అమలు చేయకుండా వాటిని పాతర వేసి ప్రజలను మోసం చేసిందన్నారు. మకర సంక్రాంతి పండగ చే సుకుందామన్నగాని నిత్యవసర వస్తువులు ధరలుబాగాపెరిగి పోయినాయి ఆకాశాన్ని తాకుతున్నాయనిఅని, సామాన్యుల బ్రతుకు భారముగా నడుస్తుందని వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రోజురోజుకు ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. మళ్లీ మరో ప్రజా సంకల్ప యాత్రకు సిద్ధమవుతున్న వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాకకు ప్రజలు ఎదురుచూస్తున్నారని బమ్మిడి దుర్యోధనరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అలాగా ఉంటే.. పలాస నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషపలు అభివృద్ధి కార్యక్రమాలపై .. అభివృద్ధి మంత్రం జపిస్తున్నప్పటికీ, ఆ పార్టీలో కొందరు సీనియర్ నేతలు తమసొంత అభివృద్ధి కోసం మద్యం మాఫియా, కంకర అక్రమ తవ్వకాలు, చెరువు గర్భాల ఆక్రమణలే ఎజెండాగా చేసుకొని, దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నట్లుగా.. అధికారం ఉన్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలి అన్న చందంగా వ్యవహరిస్తున్నారని బమ్మిడి దుర్యోధనరావు ఆరోపించారు. ఇటీవల పలాస - కాశిబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల జగన్నాథ సాగరం ఆక్రమణలకు గురవుతున్న తీరుపై వైఎస్ఆర్సిపి నేత, రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్వయంగా భూకబ్జాలకు పాల్పడిన ప్రాంతాలను ఆయన పరిశీలించడం జరిగిందన్నారు. పలాస అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే జపం చేస్తుంటే.. ఇంకోపక్క టిడిపి లో ఉన్న మున్సిపాలిటీకి చెందిన ఒక ముఖ్య నేత మద్యం మాఫియా తో పాటు భూకబ్జాలకు పాల్పడుతున్నతీరుపై ఎమ్మెల్యేఎలాస్పందిస్తారో చూడాలంటూ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న పలాస లో రోజురోజుకు పెరుగుతున్న భూకబ్జాలు, కంకర మాఫియా, మద్యం మాఫియా, చెరువుల గర్భాలు ఆక్రమణలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఈ విషయంలో ప్రజల తరపున వైయస్సార్సీపి రాజీలేని పోరాటం చేస్తుందని బమ్మిడి దుర్యోధన స్పష్టం చేశారు. వేచి చూడాలి ప్రకటనలకు వాస్తవాలకు ఉన్న తేడాను సరిచేసి ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తారని.

# నిరాడంబరతకు నిలువుటద్దం

కుత్బుల్లాపూర్, నవతరం: 'ప్రజల మనిషి' రావుల శేషగిరి జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా, నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమయ్యే గాజులరామారం డివిజన్ లో మూడు సార్లు కార్పొరేటర్‌గా ఎన్నికైన రావుల శేషగిరి పుట్టినరోజు వేడుకలు సోమవారం నాడు అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. కార్యక్రమం తొలుత వంగవీటి రంగ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించడంతో ప్రారంభమైంది. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం, పేదలకు మరియు అవసరార్థులకు అల్పాహార పంపిణీ (బ్రేక్ఫాస్ట్ డిస్ట్రిబ్యూషన్) చేపట్టారు. నాయకుడి పుట్టినరోజున పేదల కడుపు నింపడం శేషగిరి సేవా గుణానికి నిదర్శనం. కుత్బుల్లాపూర్‌లో సాటిలేని నాయకత్వం రాజకీయాల్లో హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉండే నాయకులు చాలా అరుదు. ఆ అరుదైన వారిలో రావుల శేషగిరి ఒకరు. "అధికారం తలకెక్కని వినయం.. సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే తత్వం.. ఇవే ఆయనను ఒక్కసారి కౌన్సిలర్ గా ఫ్లోర్ లీడర్ గా మూడు సార్లు కార్పొరేటర్ గా ఒకసారి నాలా కమిటీ చైర్మన్గా రెండుసార్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా వరుసగా గెలిపించాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆయనకు సాటివచ్చే నాయకుడే లేరు." ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయన సొంతం. ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం కేవలం ఓటుతో ముడిపడి ఉన్నది కాదు, అది ఒక కుటుంబ బంధం. అచంచలమైన విశ్వాసం, ఒక వ్యక్తిని నాలుగు సార్లు వరుసగా ప్రజలు ఎన్నుకున్నారంటే, ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకం ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు. పేదల పక్షపాతి, నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పని చేసే ఆయన పనితీరు ఇతర నాయకులకు ఆదర్శం. మన ప్రియతమ



నాయకులు రావుల శేషగిరి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుందాం అన్నారు. రావుల శేషగిరి యువసేన అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు లైన్స్ క్లబ్, శ్రీకృష్ణదేవరాయ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

# సంక్రాంతికి శుభవార్త చెప్పిన రేవంత్



హైదరాబాద్, నవతరం: మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణపై వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో వాటిపై సమగ్ర అధ్యయనం కోసం సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ విషయంతో పాటు సంక్రాంతి పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేసినట్టు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. "మండలాలు, జిల్లాలు ఇటుఅటుగా మార్చాలని ఇటీవల రకరకాల డిమాండ్లు వస్తున్నాయి. తొందరల్లోనే సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో వివిధ రంగాల నిపుణులు, ఉన్నతాధికారులతో ఒక కమిషన్‌ను నియమిస్తాం. ఆ కమిషన్ వివిధ జిల్లాలు, ప్రాంతాల్లో పర్యటించి నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తరహాలోనే అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఆ కమిషన్ నివేదికను అసెంబ్లీ ముందు పెట్టి సమగ్రంగా చర్చించిన తర్వాత రేషనలైజేషన్‌కు సంబందించి మార్గదర్శకాలను విడుదల చేస్తాం. ఉద్యోగుల బెనిఫిట్స్‌కు సంబంధించి 11 వేల కోట్ల రూపాయల బకాయిలున్నాయి. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు 40 వేల కోట్ల రూపాయలు. ఇవి కాకుండా సింగరేణి విద్యుత్ సంస్థకు బకాయిలు. మొత్తంగా 1.11 లక్షల కోట్ల రూపాయల బకాయిలున్నాయి. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు అదనం. అన్నింటినీ లెక్కలు కడితే 8.11 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వంపై పడింది. అందుకే అధికారం చేపట్టిన వెంటనే ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్వేతపత్రం పెట్టి చర్చకు పెట్టాం. వీటన్నింటినీ క్రమేపే చెల్లించడానికి నెలకు 30 వేల కోట్లు అవసరముండగా, రాష్ట్రానికి నెలకు 18 వేల నుంచి 18,500 కోట్ల ఆదాయం వస్తుంది. సగటు మధ్య తరగతి ఉద్యోగి గౌరవంగా, గుంబనంగా అందరిముందు సంతోషంగా ఉన్నట్టు ఏ రకంగా సంసారాన్ని ముందుకు నడిపిస్తున్నారో, ఒక రకంగా అదే తీరుగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఒక్కొక్కటికీ సవరించుకుంటూ వస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది లక్షలాది ఉద్యోగులే. ప్రభుత్వానికి సమాజంలో గౌరవం నిలబడిందంటే అందుకు ప్రధాన కారణం ఉద్యోగులే. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు చేర్చుతున్న సారధులు, వారధులు ఉద్యోగస్తులే. గత ప్రభుత్వంలో నెల నెలా జీతభత్యాలు ఎప్పుడు పడేవి. ఈ ప్రభుత్వంలో ఎప్పుడొస్తున్నాయని ఒక్కసారి ఆలోచించండి. ఒక్కటొక్కటిగా అన్నీ పరిష్కరిస్తున్నాం. ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏకు సంబంధించిన ఫైలుపై సంతకం చేసి ఇక్కడికి వచ్చా. ఈ డీఏ వల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా 225 కోట్ల భారం పడుతుంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆరోగ్య భద్రత, సంఘం కార్యాలయ నిర్మాణం విషయంలో సానుకూలంగా ఉంటాం. సంఘం కార్యాలయాల నిర్మాణం కోసం మీరు ఎంత చెల్లిస్తే అంత మ్యాచింగ్ గ్రాంటుగా ప్రభుత్వం చెల్లించడానికి సిద్దంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో గెజిటెడ్ అధికారుల ఆఫీసు కోసం స్థలం ఇస్తాం. ఉద్యోగుల సమస్యలపై ఇచ్చిన వినతిపత్రంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మరోసారి సమావేశం ఏర్పాటు చేయించి పరిశీలిస్తాం. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆరోగ్య భద్రతకు సంబంధించి 1 కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. పదవీ విరమణ బెనిఫిట్స్ ఉద్యోగుల హక్కు. పదవీ విరమణ వయసును 58 నుంచి 61 కు పెంచిన పరిణామాల వల్ల ప్రస్తుతం ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది పదవీ విరమణ చేస్తున్నారు. ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం ప్రతి నెలా కొంత చెల్లిస్తూ వస్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరింత పెంచుతాం. ప్రభుత్వంలో ఉద్యోగులు, పాలకులు వేర్వేరు కాదు. ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంచండి. ఆదాయం పెంచడానికి కొత్తగా పన్నులు ఏమీ పెంచడం లేదు. లొసుగులు ఉన్న చోట సవరించి పన్ను కట్టకుండా తప్పించుకుంటున్న వారిని పట్టుకుంటే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతభత్యాలతో పాటు బెనిఫిట్స్ కూడా సమయానికి చెల్లించవచ్చు. ఈ ప్రభుత్వం మనందరిదీ. ప్రజలిచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుందాం. ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడూ సహకారం అందిస్తుంది" అని ముఖ్యమంత్రి ఉద్యోగులకు సంబంధించిన అనేక అంశాలను విడమరిచి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యవర్గం, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చు

### యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో స్వామి వివేకా నంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (జీడిమెట్ల), ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో నిర్వహించిన స్వామి వివేకానంద 163 వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 20వ రక్తదాన శిబిరంలో రక్తదాతలను ఎమ్మెల్యే అభినందించి సర్టిఫికెట్లను, మెమంటోలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత తలుచుకుంటే దేశాన్ని మార్చువచ్చుని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి దేశ ఐక్యత, సమగ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి, ఎల్లయ్య, సందీప్, ఆనంద్, రాజు, విజయ్, ఆంజనేయులు, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజి, వరప్రసాద్, అల్లావుద్దీన్, సోను తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలంగౌడ్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్ 143 నూతన కమిటీ సోమవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూ డబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్య దర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు. అనంతరం ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి ఆవిష్కరించారు.



## మహనీయుడికి వందనాలు

### స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, నవతరం: మహనీయుడు, మహా మేధావి అయినటువంటి స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర్ లో వల్లెపు వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుత్బు ల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మన దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి అని, యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానందుడు అని, స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. డివిజన్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, గరికె రమేష్, రమేష్ మంజుల్కర్, షాకీర్, బండారి నారాయణ, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్, రమణారెడ్డి, శంకర్ గౌడ్, నాగన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి, పరుసు వేణు, బస్తీ పెద్దలు సంతోష్, యాదిరెడ్డి, వెంకటేష్, గోపాల్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోండి

### ::: సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్

సైబరాబాద్, నవతరం: మాదాపూర్ సైబర్ గేట్ వద్ద రోడ్డు కుంగిపోవడంతో ఐకియా నుంచి సైబర్ టవర్స్, జేఎన్‌టీయూ వైపు వెళ్లే వాహన రాకపోకల్లో రద్దీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత విభాగాలు మరమ్మతు పనులు చేపట్టగా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తున్నారు. రానున్న ఐదు రోజుల పాటు ఐకియా నుంచి సైబర్ టవర్స్, జేఎన్‌టీయూ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు లేదా సూచించిన డైవర్షన్‌ను అనుసరించాలని పోలీసులు సూచించారు. డైవర్షన్‌లో భాగంగా ఐకియా నుంచి వచ్చే వాహనాలను లెమన్ ట్రీ హోటల్ / రాయదుర్గం మెట్రో స్టేషన్ వద్ద ఎడమ వైపు మళ్లిస్తారు. టెక్ మహీంద్రా-సీఐఐ జంక్షన్ మార్గంగా సైబర్ టవర్స్ వైపు పంపిస్తున్నారు. అక్కడి నుంచి సాధారణ మార్గంలో జేఎన్‌టీయూ వైపు వెళ్లవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రయాణికులు పోలీసులకు సహకరించి, సూచించిన మార్గాలను అనుసరించి రాకపోకలు సాగించాలని మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అశ్వారావుపేటపై 'కెమిలాయిడ్స్ కాలుష్య పంజా.. ఊపిరి ఆడని జనం!

## పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ను తుంగలో తొక్కుతున్న అశ్వారావుపేట కెమీలాయిడ్స్ యాజమాన్యం

- ఘాటైన రసాయన వాసన, దుర్వాసనతో గాలి కాలుష్యం
- నీటి వనరుల విధ్వంసం,భూగర్భ జలాలు విషతుల్యం, రోగాల బారిన పశువులు,ఎండుతున్న పంటలు
- శ్వాస కోశ వ్యాధులతో కళ్ళ మంటలు,గొంతు నొప్పితో ప్రజల ఇబ్బందులు
- ఫ్యాక్టరీని తక్షణమే జనావాసాలకు దూరంగా ఉంచడం లేదా మూసివేయడం చేయాలని డిమాండ్
- లేదంటే గ్రీన్ ట్రిబ్యునల్ ని ఆశ్రయించాలంటున్న ప్రజలు
- ముందస్తు సమాచారం లేకుండా రాత్రి సమయంలో ఫ్యాక్టరీని,నీటి నమూనాలను తనిఖీ చేయాలి
- ఈ పరిశ్రమకు ప్రజల ఓపెన్ ఛాలెంజ్
- స్థానిక రెవెన్యూ అధికారి మొదలుకొని పై అధికారులు స్పందించాలని వినతి




**నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో వెలసిన 'కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ స్థానిక ప్రజల పాలిట శాపంగా మారింది. ఊరి నడిబొడ్డున ఉన్న ఈ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా క్షీణిస్తోంది.

**కనిపిస్తున్న ప్రధాన సమస్యలు**

విషతుల్యమవుతున్న గాలి: కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ నుండి వెలువడే రసాయన వాయువుల వల్ల గాలి పూర్తిగా కలుషితమైంది. దీంతో స్థానికులకు కళ్ల మంటలు, గొంతు నొప్పి మరియు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు సంభవిస్తున్నాయి. దుర్వాసనతో నరకయాతన: ఫ్యాక్టరీ నుండి వచ్చే ఘాటైన రసాయన వాసన భరించలేక ప్రజలు ఇళ్లలో తలుపులు వేసుకుని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ వాసన తీవ్రత మరీ ఎక్కువగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీటి వనరుల విధ్వంసం: ఫ్యాక్టరీ నుండి విడిచే రసాయన వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు విషతుల్యమవుతున్నాయి. పొలాల్లోని పంటలు ఎండిపోవడమే కాకుండా, పశువులు కూడా ఈ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నాయి.

అలసత్వం వహిస్తున్న యాజమాన్యం: కాలుష్య నియంత్రణపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫ్యాక్టరీ యాజమాన్యం పెడచెవిన పెడుతోందని, కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు ఏం చేస్తున్నారు?**

జనవాసాల మధ్య రసాయన పరిశ్రమలు ఉండకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి కి ఎదురుగా ఈ కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ ఉండడం వల్ల ఆసుపత్రిలో చేరిన రోగులు ఎక్కువ కాలం ఉండవలసి వస్తే, నీటి కాలుష్యం మరియు వాయు కాలుష్యం కారణంగా రోగుల ప్రాణాల మీదికే వస్తోందని చెప్పవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పి సి బి) అధికారులు మొక్కుబడి తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజల హెచ్చరిక**

తక్షణమే కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు మరియు పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తమ ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. కానీ ఇక్కడ ఫ్యాక్టరీ వల్ల ఎటువంటి కాలుష్యం లేదని




యాజమాన్యం బుకాయిస్తోంది. స్థానికుల మాటలు ఇట్టే కొట్టి పడేస్తోంది. అయితే వారి మాటలు పచ్చి అబద్ధమని స్థానికులు మండిపడుతున్నారు. అంతా సవ్యంగా ఉంటే పట్టణంలో ఈ ఘాటైన రసాయన వాసన ఎక్కడినుండి వస్తోంది? ప్రజలు ఎందుకు రోగాల బారిన పడుతున్నారు? రాత్రి వేళల్లో చిమ్మిల నుండి వెలువడే దట్టమైన పొగకు యాజమాన్యం సమాధానం చెప్పాలి. కంటి తుడుపు చర్యలు ఆపి బహిరంగంగా పర్యావరణ తనిఖీలకు సిద్ధపడాలి.

**అశ్వారావుపేట ప్రజల బహిరంగ హెచ్చరిక:**

కెవిలాయిడ్స్ యాజమాన్యం సమాధానం చెప్పాలి. వారి ఫ్యాక్టరీ వల్ల ఎటువంటి కాలుష్యం లేదని అన్ని సవ్యంగానే ఉన్నాయని చెబుతున్న మాటలను అశ్వరావుపేట ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

పారదర్శక తనిఖీ: ఫ్యాక్టరీలో కాలుష్య నియంత్రణ ప్లాంట్లు (ఈ టి పి/ఎస్ టి పి) సరిగ్గా పని చేస్తున్నాయని మీరు భావిస్తే ప్రభుత్వ అధికారులతో పాటు స్థానిక ప్రజల కమిటీ సమక్షంలో తనిఖీకి మీరు సిద్ధమా ?అని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నీటి నాణ్యత: ఫ్యాక్టరీ పరిసరాల్లోని బోర్లు బావుల్లో నీరు రంగు మారి వాసన వస్తున్న మాట వాస్తవం కాదా? ఆ నీటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపడానికి మాకు సహకరిస్తారా? అని ప్రజలు ఫ్యాక్టరీ యాజమాన్యానికి సవాలు విసురుతున్నారు.

రాత్రిపూట పొగ: పగలు తక్కువగా కనిపించే పొగ రాత్రి వేళల్లో దట్టంగా ఎందుకు వస్తుంది? రాత్రిపూట ఎటువంటి రసాయనాలను విడుదల చేస్తున్నారు పారదర్శక నివేదిక ఇవ్వగలరా?

ఆరోగ్య బాధ్యత: ఫ్యాక్టరీ వచ్చినప్పటినుండి చుట్టుపక్కల కాలనీలో శ్వాసకోశ వ్యాధులు, కళ్ళ మంటలు పెరిగిన మాట నిజం కాదా? దీనిపై ఒక హెల్త్ సర్వే చేయించడానికి మీరు సిద్ధమా? అని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అవన్నీ యాజమాన్యంపై వేసే నిందలని భావిస్తే, ఆ నిందలు నిజం కావని నిరూపించుకోవలసిన బాధ్యత కూడా యాజమాన్యానిదే. ప్రజల ప్రాణాలతో చెలగాటమాటితే చూస్తూ ఊరుకోమని అశ్వారావుపేట పట్టణ ప్రజలు యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నారు. పైన తెలిపిన అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే ఫ్యాక్టరీ ముందు శాంతియుత నిరసనలు చేపట్టడమే కాకుండా, కాలుష్య నియంత్రణ మండలి (పి సి బి) హరిత ట్రిబ్యునల్ (ఎన్.జి.టి) కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని అశ్వారావుపేట పరిరక్షణ కమిటీ మరియు బాధిత ప్రజలు హెచ్చరిస్తున్నారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని జనాభా మధ్య ఉన్న కెమిలాయిడ్స్ పరిశ్రమ గత కొంతకాలంగా పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కి నిరాటంకముగా కాలుష్యాన్ని వెదజల్లుతోంది.

దొంగ చాటు కాలుష్యం: పగటిపూట తనిఖీలకు భయపడి ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం రాత్రి పది గంటల తర్వాత చిమ్నీల నుండి దట్టమైన రసాయన పొగలు వదులుతోందనీ అనుమానం. ఇది కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధం.

శుద్ధి చేయని వ్యర్థాలు: యాజమాన్యం తమ వద్ద "శుద్ధి ప్లాంటు(ఈటీపి) ఉందని చెబుతున్నప్పటికీ విద్యుత్తు ఖర్చు ఆదా చేయడానికి దానిని వాడకుండా నేరుగా వ్యర్థాలను భూమిలోకి లేదా బయటకు వదులుతున్నారనే వాదనలున్నాయి. దీనివల్ల కిలోమీటర్ మేరా భూగర్భ జలాలు విషతుల్యమయ్యాయి.

నిబంధనల ఉల్లంఘన: పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం పరిశ్రమలు నిర్వహించాల్సిన గ్రీన్ బెల్ట్ మరియు వ్యర్థాల నిర్వహణలో ఈ సంస్థ పూర్తిగా విఫలమైంది. వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా రాత్రి సమయాల్లో ఫ్యాక్టరీని తనిఖీ చేయాలని, ఫ్యాక్టరీ లోపల మరియు బయట ఉన్న నీటిని నమూనాలను సేకరించి స్టేట్ పొల్యూషన్ ల్యాబ్ లో పరీక్షించాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు పాటించని పక్షంలో సదరు ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని లేదా జనావాసాలకు దూరంగా తరలించాలని కోరుతున్నారు. ఒకవేళ అధికారులు త్వరితగతిన స్పందించని పక్షంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ని ఆశ్రయించడమే కాకుండా ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నారు.





# ట్రాఫిక్ నియంత్రణ కొరకు కఠిన చర్యలు

### అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, నవతరం: రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ఇకనుంచి కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, సిగ్నల్ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం, రవాణా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన ఎజెండాగా విధివిధానాలతో నూతన చట్టం తీసుకురావలసిన అవసరం ఉందని చెప్పారు. "ఒకప్పుడు శాంతి భద్రతలు ప్రధాన సమస్యగా ఉండేది. ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ అతిపెద్ద సవాలుగా మారింది. ఇప్పుడు అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాల్సిన అవసరం ఉంది. రోడ్డు భద్రత కోసం డీజీ, అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం గూగుల్ తో అవగాహన ఒప్పందం చేసుకున్నాం. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసుకోవడమే కాకుండా ఆధునిక సాంకేతిక వ్యవస్థను ఉపయోగించుకుని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం. ప్రతి 3 నిమిషాలకు ఒక ప్రాణాన్ని కోల్పోవడం దురదృష్టకరం. రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థి దశలోనే ఒక అవగాహన కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. డ్రైవింగ్ చేసేప్పుడు మనం తప్పు చేయకపోయినా, ఎదుటివారి తప్పిదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాలను ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా చేసిన హత్యలుగా భావించాలి. సైబర్ క్రైమ్ పెరిగిన నేపథ్యంలో నియంత్రించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్టు, తీవ్రవాదాన్ని అణిచివేయడానికి కౌంటర్ ఇంటెలిజెన్స్, ఆక్టోపస్ లాంటి సంస్థలను, టెర్రరిస్టు, మిలిటెంట్ కార్యక్రమాలను నియంత్రించడానికి గ్రేహౌండ్స్ వ్యవస్థలను ప్రారంభించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. మాదకద్రవ్యాలను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే చెరువులు, కుంటల కబ్జాలను నివారించడానికి హైడ్రాను ఏర్పాటు చేసుకున్నాం. అదే తరహాలో ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మైనర్లు వాహనాలు నడపడం, డ్రంకెన్ డ్రైవ్ చేసేవారిని నియంత్రించాలి. ఉల్లంఘనలపై చలాన్లు వేస్తున్నారు. మళ్లీ వాటిని కట్టడానికి ఆఫర్లు ఇస్తున్నారు. వారి బ్యాంక్ అకౌంట్లతో వాహనాలను అనుసంధానం చేయండి. చలాన్ పడిన వెంటనే వారి బ్యాంక్ ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా డబ్బులు కట్ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకునే ప్రణాళికలు చేయండి. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమవుతున్న తల్లిదండ్రులపైన కేసులు నమోదు చేయాలి. ఇలాంటి వాటిని నివారించడానికి చిన్నతనం నుంచి అవగాహన కల్పించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు. రోడ్డు భద్రతపై ఒక అహగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికను రూపొందించడాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పోలీసు శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజా ప్రతినిధులు, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి సీవీ ఆనంద్, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై విచారణకు ఆదేశించిన లోకాయుక్త

హైదరాబాద్, నవతరం: సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ... భూ భారతి చట్టాన్ని వాడుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరిక జారీ చేసింది లోకాయుక్త. జనగామ జిల్లా కేంద్రంలో ఒకే రోజు రూ.8 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావడంతో సుమోటోగా కేసు నమోదు చేసింది లోకాయుక్త. భూ భారతిలో జరిగే కుంభకోణానికి సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ సహకరిస్తున్నట్లు అనుమానాలు వెల్లువెత్తాయి. దీంతో సమగ్ర విచార జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమిషనర్, జనగామ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన లోకాయుక్త.

# నాణ్యత విషయంలో రాజీపడొద్దు



హైదరాబాద్, నవతరం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్‌కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్‌పై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల విషయంలో ఖర్చుకు వెనకాడొద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని తెలిపారు. యూనిఫామ్‌తో పాటు 21 వస్తువులతో కూడిన కిట్‌ను విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్కూల్ బెల్ట్, టై, షూస్, స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర వస్తువులను అందించేందుకు అవసరమైన ప్రొక్యూర్మెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు సక్రమం?

షిరిడీహిల్స్ రోడ్ నం.17లో పూర్తి దశలో అక్రమ నిర్మాణం



**ఎవరికి వారే... యమునా తీరే...**

- అనుకున్నట్టుగానే అన్నీ జరిగిపోతున్నాయ్
- అనుమతులు లేకుండానే
- బహుళ అంతస్థులు కంప్లీట్
- మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు
- ఎన్ని వార్తలు రాసినా దారికి రాని టౌన్ ప్లానింగ్
- అందినకాడికి దోచుకో...
- అక్రమాలకు సక్రమం చెయ్
- కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలో
- ప్రజావాణి ఫిర్యాదులు బుట్టదాఖలు
- అక్రమ నిర్మాణాలతో
- రెచ్చిపోతున్న నిర్మాణదారులు
- నో టౌన్ ప్లానింగ్... నో టీజీ బీ పాస్
- బల్దియా బా
- పట్టించుకుంటే తప్పు... చర్యలు నిల్







జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు నిర్మాణం 17.11.2025 నాటి ఫోటో

కుత్బుల్లాపూర్, నవతరం: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ గాజులరామారం సర్కిల్ లో నిద్రమత్తులో తూగుతున్నారు స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు. తమ విధులను గాలికొదిలేసి... అందినకాడికి దండుకుంటూ తమ విధులను మర్చిపోతున్నారు. ప్రజావాణి లో ఫిర్యాదులు, పత్రికల్లో వార్తా కథనాలు... అయినా ఇవేవీ వీరిని మార్చలేవు. పట్టణ ప్రణాళిక విభాగం నిద్రమత్తులో ఉంటే ఏం జరుగుతుందో... జగద్గిరిగుట్ట మైసమ్మ నగర్, షిరిడీ హిల్స్ లో చూస్తే తెలిసిపోతుంది. కొన్ని నెలలుగా ఇక్కడి అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు ప్రజావాణి, ఆన్లైన్ లో ఫిర్యాదులు చేస్తున్నా... దున్నపోతుమీద వానపడ్డట్టు వ్యవహరిస్తున్నారు ఇక్కడి కొందరు లంచగొండి అధికారులు. చివరికి వార్తా పత్రికల్లో కూడా కథనాలు ప్రచురించినా తమ మొద్దు నిద్రను వీడటం లేదు. చివరికి అక్రమ నిర్మాణాలు సక్రమం చేసే దిశగా వీరు వేసిన అడుగులు ఫలించాయనే చెప్పాలి. నిర్మాణం మొదటి దశ నుండి స్థానికులు ఫిర్యాదులు చేసినా చివరికి నాలుగు, అయిదు, ఆరు అంతస్థుల అక్రమ నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. ప్రధానంగా అంజయ్య నగర్ (మైసమ్మ నగర్ 'ఎ' బ్లాక్)... జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు శీను నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవన నిర్మాణం, షిరిడీ హిల్స్ రోడ్ నంబర్ 18, రోడ్ నంబర్ 17 – పిండిగర్నీ పక్కనే చివరి దశకు చేరుకున్న రెండు బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు. ఫిర్యాదులు, వార్తలు ఏవీ ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు మార్చలేవు. అందుకే కాబోలు అక్రమ నిర్మాణదారులు తమ సత్తా చూపిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న ఇక్కడి అక్రమ నిర్మాణాలు కూల్చి, నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నోటీసుల పేరుతో కాలాయాపన చేస్తుంటే... నిర్మాణదారులు మాత్రం ఖాళీగా కూర్చుంటారా... వారిపని వారు చేసుకుపోతున్నారు అంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు. అక్రమ నిర్మాణాలు నివారించాల్సిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అండ్ డెమోలిషన్ స్క్వాడ్ ఎక్కడ పోయిందో ఎవరికీ తెలియడం లేదు. కనీసం హైడ్రా కమిషనర్ చర్యలు తీసుకుంటారా...? అంటే అదీ అర్థం కావడం లేదు. ఇకనైనా బల్దియా కమిషనర్ చొరవ తీసుకుని జగద్గిరిగుట్ట పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని, అవినీతికి పాల్పడుతూ... తమ విధులను మర్చిపోయిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని



మైసమ్మ నగర్ 'ఎ' బ్లాక్ రోడ్ నంబర్ 3 లో వెలిసిన అక్రమ నిర్మాణం



జగద్గిరిగుట్ట, షిరిడీ హిల్స్ రోడ్ నంబర్ 18లో వెలుస్తున్న అక్రమ నిర్మాణం



శీను నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై స్థానికుల ఫిర్యాదు

# అప్పుడెట్లుండే... ఇప్పుడెట్లున్నది?

**సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





హైదరాబాద్, నవతరం: మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒకట్రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని అన్నారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు.



# అత్యాచార నిందితుడు ఎన్కౌంటర్

అస్సాం, నవతరం: కోక్రాఝార్‌లో మానసిక వికలాంగురాలుపై అత్యాచారం చేసిన ప్రధాన నిందితుడిని పోలీసులు కాల్చి గాయపరిచిన తర్వాత ఉద్రిక్తత నెలకొంది. నిందితుడు రఫీకుల్ ఇస్లాంను కోక్రాఝార్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు సురక్షిత ప్రదేశం నుండి తీసుకెళ్తుండగా రాణి ఘులి సమీపంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. టాయిలెట్ బ్రేక్ కోసం ఆగిన సమయంలో రఫీకుల్ ఇస్లాం ఒక పోలీసు నుండి ఆయుధాన్ని లాక్కొని, అతనిపై దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నించాడని, దీంతో పోలీసులు కాల్పులు జరిపారని ఆరోపించారు. నిందితుడి నడుముకు బుల్లెట్ గాయం కాగా, ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ధుబ్రీ జిల్లాలోని చాపర్ నివాసి అయిన నిందితుడిని మొదట కోక్రాఝార్ ఆర్అండ్బి సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లి, తరువాత కోక్రాఝార్ మెడికల్ కాలేజ్, ఆసుపత్రికి తరలించారు. కోక్రాఝార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లేబర్ క్యాంప్‌లో అనాథ, మానసికంగా అస్థిరంగా ఉన్న మహిళపై అత్యాచారం చేశారనే ఆరోపణలతో అతన్ని అరెస్టు చేశారు. ఈ సంఘటన కోక్రాఝార్ అంతటా విస్తృత నిరసనలకు దారితీసింది. ప్రపంచ హిందూ సమాఖ్య జిల్లా యూనిట్ పిలుపునిచ్చిన 12 గంటల బంద్‌కు దారితీసింది. సాధారణ జీవితం స్తంభించిపోయింది. మరింత అశాంతిని నివారించడానికి, పరిపాలన బి ఎన్ఎస్ఎస్ 2023 లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించింది. పరిస్థితి అదుపులో ఉందని, దర్యాప్తు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com